

రూ.50 వేలకు మించి నగదు తీసుకెళ్లరాదు

ప్రజాశక్తి - రాయచోటి

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన సందర్భంగా రూ. 50 వేలకు మించి నగదును తీసుకెళ్లరాదని ఇఆర్‌డిఒ ఉషారాణి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ముస్లింరెడ్డిగారిపల్లె వద్ద ఇఆర్‌డిఒ నేతృత్వంలో ఫ్లేయింగ్ స్క్వాడ్ వాహన వాహనాలను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఎన్నికలకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల కమిషన్ గట్టి చర్యలను తీసుకుంటోందని పేర్కొన్నారు. రూ.50 వేలకు మించి నగదును తీసుకెళ్లరాదని, అలా ఏదైనా అత్యవసర సమయాల్లో నగదు అవసరమైతే సంబంధిత అధికారుల వద్ద తప్పనిసరిగా అనుమతి తీసుకోవాల్సిందిగా తెలిపారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ జె.కృష్ణ కిషోర్, రామ్మోహన్ నాయక్ పాల్గొన్నారు.

ఎన్నికల శంఖారావానికి శ్రీకారం

- నేడు ఇడుపులపాయకు వైఎస్ జగన్
- ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు బస్సుయాత్ర
- ప్రొద్దుటూరులో మేమంతా సిద్ధం సభ


ప్రజాశక్తి - కడప ప్రతినిధి



వైసిపి సార్వత్రిక ఎన్నికల శంఖారావాన్ని మోగించింది. వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం కడప జిల్లా వేంపల్లి మండలం ఇడుపులపాయ నుంచి శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురం వరకు 'మేమంతా సిద్ధం' సభల పేరిట బస్సుయాత్రకు శ్రీకారం చుట్టారు. జిల్లాలోని వేంపల్లి, వీరపనాయునిపల్లి, ప్రొద్దుటూరు, యర్రగుంట్ల, నంద్యాల జిల్లా మీదుగా ఆళ్లగడ్డ వరకు బస్సుయాత్ర సాగనుంది. రాష్ట్రంలోని 26 జిల్లాల వారీగా షెడ్యూల్‌ను సిద్ధం చేసింది. జిల్లాలోని ప్రొద్దుటూరులో 'మేమంతా సిద్ధం' సభను ఏర్పాటు చేశారు. జిల్లాలోని కడప, కమలాపురం, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మల మడుగు, పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున జన సమీ కరణకు ఏర్పాట్లు చేశారు. కొద్ది రోజులుగా జన సమీకరణకు కసరత్తు చేస్తున్నారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీ మొదలుకుని 36 మండలాలు, తొమ్మిది మున్సిపాలిటీ, కడప కార్పొరేషన్ కార్పొరేటర్లు, కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లు మొదలుకుని మండలాల నాయకత్వాలకు జనసమీకరణ బాధ్యతలను అప్పగించారు. ప్రొద్దుటూరులో మేమంతా సిద్ధం సభ నిర్వహించనున్న నేప థ్యంలో టిడిపి నుంచి భారీగా చేరికలకు అవకాశం ఉంది. ప్రొద్దుటూరు, కమలా పురం, మైదుకూరు నియోజకవర్గాల పరిధిలోని టిడిపికి చెందిన నాయకులు సహా మైనార్టీ నాయకులు చేరికలకు ఏర్పాట్లు చేసినట్లు తెలుస్తోంది.

నేడు మదనపల్లికి చంద్రబాబు నాయుడు
సిఎఎ, ఎన్‌ఆర్‌సి పట్ల స్పష్టతనిచ్చే అవకాశం
రాజంపేట నుంచి భారీగా జన సమీకరణ

ప్రజాశక్తి-కడప ప్రతినిధి/మదనపల్లె



టిడిపి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టింది. టిడిపి జాతీయ అధ్య క్షులు నారా చంద్రబాబు నాయుడు బుధవారం సాయం త్రం మదనపల్లి పట్టణంలో నిర్వహించనున్న ప్రజాగళం సభకు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. అన్న మయ్య జిల్లాలోని రాయచోటి, రాజంపేట, రైల్వే కోడూరు, మదనపల్లి, తంబళ్లపల్లి, పీలేరు నియోజకవర్గాల టిడిపి నాయకత్వం స్థానిక బెంగళూరు బస్టాండులో ప్రజాగళం సభకు ఏర్పాట్లు చేసింది. మొదటగా ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందును స్వీకరించిన అనంతరం ప్రసంగించనున్నారు. జిల్లాలో ముస్లిముల భయాం దోళనల్ని తొలగించే ప్రయత్నం చేయడానికి ప్రాధాన్యత ఇచ్చే అవ కాశం ఉన్నట్లు టిడిపి వర్గాల అభిజ్ఞ. ఇటీవల కేంద్రంలోని బిజెపి సర్కారు తెచ్చిన సిఎఎ, ఎన్‌ఆర్‌సి చట్టాల పట్ల ముస్లిముల్లో నెలకొన్న భయా ందోళనలపై స్పష్టత ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. జిల్లాలోని ఆరు నియోజక వర్గాల్లో ఐదు అసెంబ్లీ, రాజంపేట ఎంపీ టిక్కెట్లపై స్పష్టత ఇవ్వడాన్ని మినహాయిస్తే రాజంపేట అభ్యర్థిత్వం తేలని నేపథ్యంలో బిజెపి, జనసేన, టిడిపి అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొంది. రాజంపేట టికెట్ ఆశా వహులు పెద్దఎత్తున జన సమీకరణ ద్వారా బలం నిరూపించే ప్రయత్నాల్లో నిమగ్నమ య్యారు. రాజంపేట అసెంబ్లీ టికెట్ కోసం పార్లమెంట్ అభ్యర్థిగా ప్రచారం జరిగిన సుగవాసి బాలసుబ్రమణ్యం కోరు తున్నట్లు సమాచారం. బత్యాల చెంగల్రాయులు, జగన్మోహన్‌రాజులతోపాటు సుగవాసి బాలసుబ్రమణ్యం సైతం టికెట్ రేసులో నిలిచినట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో ఉత్కంఠ నెలకొంది.

సమస్యాత్మక కేంద్రాలపై గట్టి నిఘా

- స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచెల భద్రత
- ప్రజల్లో భరోసాకు 13 కేంద్ర కంపెనీలు
- ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి
- ప్రజాశక్తితో కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్ విజయరావు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి/క్రైమ్



"కర్నూలు రేంజ్ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పోలీసు బలగాల ద్వారా గట్టి నిఘాను ఏర్పాటు చేశాం. నాలుగు జిల్లాల పరిధిలో 13 కంపెనీల కేంద్ర పోలీసు బలగాలను ఏర్పాటు చేశాం. రాష్ట్ర, జిల్లాల సరిహద్దుల్లో అక్రమ రవాణా చోటు చేసుకోకుండా చెక్ పోస్టులను ఏర్పాటు చేశాం. ఇప్పటికే పలుచోట్ల నగదును స్వాధీనం చేసుకున్నాం. లైసెన్సుడు గన్నులను డిపాజిట్ చేసుకున్నాం. ప్రతి పార్లమెంటు పరిధిలోని స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతను ఏర్పాటు చేశాం" అని కర్నూలు రేంజ్ డిఐజి సిహెచ్ విజయరావు తెలిపారు. ప్రజాశక్తి ముఖాముఖిలో ఎన్నికల నిర్వహణ భద్రత ఏర్పాట్లకు సంబంధించిన పలు విషయాలను వెల్లడించారు...

ఎన్ని పోలీసు కంపెనీ బలగాలను కేటాయించారు?

డిఐజి : కర్నూలు రేంజ్ పరిధిలోని కర్నూలు, నంద్యాల, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాల పరిధిలో మొత్తం 13 పోలీసు కంపెనీ బలగాలను ఏర్పాటు చేశాం. ఒక్కొక్క జిల్లాకు మూడు కంపెనీల చొప్పున 12 కంపెనీలు కాగా ఒక నంద్యాలకు నంద్యాల జిల్లాకు మాత్రం నాలుగు కంపెనీలను కేటాయించాం. ఆయా జిల్లాల్లో సమస్య ఆత్మక ప్రాంతాలను గుర్తించి కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్, కవాతు నిర్వహిస్తున్నాం.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించారా?

డిఐజి : కడప జిల్లాలో 513, అన్నమయ్య జిల్లాలో 400, నంద్యాల జిల్లాలో 370, కర్నూలు జిల్లాలో 320 కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించాం. అక్కడ ఆర్మడ్ రిజర్వుడ్ పోలీసు బలగాలతో గట్టి బందోబస్తును ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ప్రత్యేక రూటు ఆఫీసర్లను ఏర్పాటు చేసి ఆ రూట్లో ఒక వాహనంతో పాటు ఐదుగురు సిబ్బంది ఉంటారు. ఏదైనా ఫోన్ కాల్ ద్వారా ఫిర్యాదు అందితే వెంటనే అక్కడికి వెళ్లి సమస్యను పరిష్కరిస్తారు.

ఫ్యాక్షన్ గ్రామాల్లో నేరాల నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

డిఐజి : కర్నూలు రేంజ్ పరిధిలో కర్నూలు జిల్లాలో 27, నంద్యాల జిల్లాలో 28, కడప జిల్లాలో 67 గ్రామాలను ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలుగా గుర్తించాం. అక్కడ ఫ్యాక్షన్ జోన్ పరిధిలో ప్రత్యేక ఇన్స్పెక్టర్లను కేటాయించాం. గత పది ఏళ్లలో ఎవరు ఫ్యాక్షన్ కార్యకలాపాలను ప్రేరేపిస్తున్నారో గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టిని ఉంచాం. ఎన్‌బిడబ్ల్యులను పూర్తిచేశాం. ఎన్నికల్లో సమస్యలు సృష్టించే వ్యక్తులను ఎమ్మార్వో సమక్షంలో బైండోవర్ కేసులను నమోదు చేశాం.

ఎన్ని లైసెన్సుడు గన్నులను స్వాధీనం చేసుకున్నారు ?

డిఐజి : బ్యాంకుల వద్ద ఉన్న లైసెన్సుడు గన్నులు మినహా అన్ని లైసెన్సుడు గన్నులను స్వాధీనం చేసుకుంటున్నాం. ఇప్పటివరకు కర్నూలు జిల్లాలో 577, నంద్యాల జిల్లాలో 779, కడప జిల్లాలో 678, అన్నమయ్య జిల్లాలో 764 లైసెన్సుడు గన్నులను స్వాధీనం చేసుకున్నాం.

స్ట్రాంగ్ రూముల వద్ద ఎలాంటి భద్రత చర్యలు తీసుకుంటున్నారు?

డిఐజి : పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఒకటి చొప్పున ఏర్పాటు చేసే స్ట్రాంగ్ రూముల వద్ద మూడు అంచల భద్రత వ్యవస్థతో కట్టుదిట్టం చేస్తున్నాం. మొదటి వ్యవస్థలో కేంద్ర పోలీసు బలగాలు, రెండో వ్యవస్థలో ఏపీఎస్పీ బలగాలను, మూడవ వ్యవస్థలో జిల్లా పోలీసు బలగాలతో కట్టుదిట్టం చేస్తున్నాం. జాయింట్ లెవెల్ ఆఫీసర్లతో భద్రతను పర్యవేక్షిస్తున్నాం.

నాటుసారా తయారీ, మద్యం అక్రమ రవాణాపై ఎలాంటి నివారణ చర్యలు తీసుకుంటున్నారు?

డిఐజి : నాలుగు జిల్లాల పరిధిలో ఎక్కడైనా నాటుసారా బట్టీల ఏర్పాటు, తయారీ, రవాణా, రాష్ట్ర ఇతర మద్యం రవాణపై ప్రత్యేక దృష్టిని సారిస్తున్నాం. ఎన్ఫోర్స్మెంట్ పోలీసులతో దాడులు నిర్వహించి కేసులు కడుతున్నాం. అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులు కర్నూలు జిల్లాలో 8, నంద్యాల జిల్లాలో రెండు, అన్నమయ్య జిల్లాలో ఒకటి ఉన్నాయి. జిల్లా సరిహద్దు చెక్‌పోస్టులు ఒక్కో జిల్లాలో 10 పైగా ఉన్నాయి. చెక్ పోస్టుల్లో నగదును, అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని సీజ్ చేస్తున్నాం. కర్నూలు జిల్లాలో రూ.2.45 కోట్లు, నంద్యాల రూ 37 లక్షలు, కడప రూ.10.71 కోట్లు, అన్నమయ్య జిల్లాలో దాదాపు రూ.37 లక్షలు నగదును స్వాధీనం చేసుకున్నాం. లిక్కర్ కేసులు కడపలో 1000 పైగా, కర్నూలు 360, నంద్యాల 250, అన్నమయ్య 650 పైబడి కేసులు నమోదు చేశాం. ఇప్పటి వరకు సి-విజిల్ యాప్‌లో 80 ఫిర్యాదులు నాలుగు జిల్లాల పరిధిలో అందగా వాటిని ఆయా జిల్లాల్లో ఎస్పీలు పరిష్కరిస్తున్నారు. నంద్యాల జిల్లా నల్లమల అటవీ ప్రాంతంలో ఒక షాడో జోన్ ఉంది. కర్నూలు రేంజ్ పరిధిలోని మిగిలిన అన్ని ప్రాంతాల్లో రోడ్డు, ఫోన్ కమ్యూనికేషన్ ఉన్నాయి. ఎన్నికల నిర్వహణకు ఎవరు విఘాతం కలిగించినా కఠినంగా చర్యలు తీసుకుంటాం. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలి.

ఆత్మహత్యలపై న్యాయ విచారణ చేపట్టాలి

వామపక్ష నాయకుల డిమాండ్
వైఎస్ఆర్ జిల్లా డిఆర్‌ఒకు వినతి



వైఎస్ఆర్ జిల్లా డిఆర్‌ఒకు వినతిపత్రం ఇస్తున్న వామపక్ష నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

మాధవరం గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు భూ సమస్య కారణంగా ముగ్గురు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనపై సమగ్రమైన న్యాయవిచారణ కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించాలని వామపక్ష, రైతు, వ్యవసాయ, కార్మిక, సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా రెవెన్యూ అధికారికి వినపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శులు జి.చంద్ర, జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలం మాధవరం గ్రామానికి చేనేత కుటుంబానికి చెందిన సుబ్బారావు, భార్య పద్మావతి, కూతురు వినయ ఆత్మహత్యకు కారకులైన రెవెన్యూ అధికారులు, అధికార పార్టీ నేతలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయ విచారణ చేపట్టి మృతుని కుమార్తెకు ప్రభుత్వ ఉద్యోగం, భూమి, ఆత్మహత్య చేసుకున్న కుటుంబానికి ఒక్కొక్కరికి రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియ ఇవ్వాలని కోరారు. భూ అక్రమణకు పాల్పడిన అప్పటి తహశీల్దారు, రెవెన్యూ అధికారులను ప్రభుత్వ ఉద్యోగం నుంచి తొలగించాలని తెలిపారు. ఒంటిమిట్ట మండలంలో వందల ఎకరాల ప్రభుత్వ భూములు అధికార పార్టీ రాజకీయ నాయకుల అండదండలతో కబ్జాలకు గురవుతున్నాయని పేర్కొన్నారు. జిల్లా రెవెన్యూ ఉన్నత అధికారులు చోద్యం చూస్తున్నారని అన్నారు. సీఎం సొంత జిల్లాలో అధికార పార్టీ నాయకులు బరితెగించి భూ కబ్జాలకు పాల్పడుతున్నారని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు. ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలకు జిల్లా ఉన్నతాధికారులు అండగా నిలబడాలని, అన్ని విధాలుగా ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి, అధ్యక్షులు సుబ్బారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శివకుమార్, అన్వేష్, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శివ నారాయణ, రైతు సంఘం నాయకులు కట్ట యానాదయ్య, సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్, కమిటీ సభ్యులు చంద్రారెడ్డి, సిపిఐ నాయకులు బాదుల్లా, సిపిఐ ఎంఎల్ నాయకులు అంకన్న, రవికుమార్ పాల్గొన్నారు.

సుబ్బారావు కుటుంబాన్ని ఆదుకోవాలి

మాధవరంలో త్మహత్య చేసుకున్న కుటుంబాన్ని ఆదుకోవాలని బిసి సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమవేశంలో వారు మాట్లాడుతూ మాట్లాడుతూ ఒంటిమిట్ట మండలం మాధవరం గ్రామానికి చేనేత కుటుంబానికి చెందిన సుబ్బారావు, భార్య, పద్మావతి,కూతురు వినయ, ఆత్మహత్యకు కారకులైన రెవెన్యూ అధికారులు, అధికార పార్టీ నేతల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. న్యాయ విచారణ జరపాలని మృతుని కుమార్తెకు ప్రభుత్వ ఉద్యోగం, భూమి, ఆత్మహత్య చేసుకున్న కుటుంబానికి ఒక్కొక్కరికి రూ.30 లక్షల ఎక్స్ గ్రేషియ ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిఎస్‌పి కేసును తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించడం సరైంది కాదని తెలిపారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమకు తోచిన ఆర్థిక సాయం అందజేశామని చెప్పారు. మూడు ఎకరాల స్థలాన్ని తిరిగి మృతుని కూతురు పేరుతో ఆన్లైన్ చేయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు లింగమూర్తి, పార్లమెంటు అధ్యక్షులు రామాంజనేయులు, కళ్యాసుధాకర్, గోవిందు నాగరాజు, త్రివిక్రమరావు, సుబ్బారావు, ఆదినారాయణ, నరసింహ, సంటెన్న పాల్గొన్నారు.

చిన్న పిల్లల కిడ్నాప్ ముఠా పరార్

- ఇద్దరు పిల్లల కిడ్నాప్‌నకు యత్నం
- దేహశుద్ధి చేసిన స్థానికులు
- భయాందోళనలో ప్రజలు

ప్రజాశక్తి-వాల్మీకిపురం

చిన్న పిల్లలను కిడ్నాప్ చేసేందుకు ఓ ముఠా ప్రయత్నించి.. స్థానికుల వద్ద దేహశుద్ధి చేయించుకొని.. పరారైన సంఘటన సోమవారం రాత్రి 10 గంటలకు పట్టణంలోని నాయక్‌వీధిలో చోటు చేసుకొంది. వివరాలు ఇలా వున్నాయి.. ఓ గుర్తు తెలియని మహిళ యాచకురాలిగా పట్టణంలో యాచిస్తూ స్థానిక రైల్వే గేటు వద్ద ఉన్న ఓ ముస్లిం ఇంటి దగ్గర అన్నం పెట్టమని అడిగింది. రంజాన్ మాసం కావడంతో ముస్లింలు మేల్కొని ఉండడంతో ఇద్దరు పిల్లలు ఆడుకుంటున్నారు. దీనిని గమనించిన ఓ మహిళ చాక్లెట్లు ఇస్తానంటూ ఇద్దరు పిల్లలను సమీపంలోని చీకటి ప్రాంతానికి తీసుకెళ్లింది. దీంతో పిల్లలు బిగ్గరగా కేకలు వేయడంతో స్థానికులు హుటాహుటిన ఆ మహిళను పట్టుకొని దేహశుద్ధి చేశారు. ఆ మహిళను నువ్వు ఎవరు, ఎంత మంచి వచ్చారు అని ప్రశ్నించగా వారి వద్ద నుంచి తప్పించుకొని ఉడాయించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. చిన్న పిల్లల కిడ్నాప్ ముఠాతో ప్రజలు ఉల్లిక్కిపడ్డారు. తమ పిల్లల్ని బయటకు పంపేందుకు భయాందోళనగా ఉందని ప్రజలు చెబుతున్నారు. పోలీసులు మాత్రం తమకేమీ తెలియదని, చిన్న పిల్లల కిడ్నాప్ ముఠా విషయం తమ దృష్టికి రాలేదని చెబుతుండడం గమనార్హం. ఏది ఏమైనా పోలీసులు రాత్రి గస్తీ నిర్వహించకపోవడం వలనే దొంగతనాలు, కిడ్నాప్ వంటి సంఘటనలు జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందిస్తారో.. నిద్రపోతారో వేచి చూడాలి.



యాచకురాలిగా కిడ్నాప్‌కు యత్నిస్తున్న మహిళ

'మిట్స్'లో కెరీర్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

ప్రజాశక్తి-మదనపల్లి

మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్‌లో మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం వారు కెరీర్ డెవలప్‌మెంట్ ఇంటరాక్షన్ ప్రొగ్రాంను ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎస్.ఎస్.రెడ్డి, సైంటిస్ట్, డిఆర్‌డిఒ బెంగళూరు, కళాశాల పూర్వ విద్యార్థి పాల్గొన్నారన్నారు. విద్యార్థులకు గేట్ పరీక్ష ఎంతో ప్రాముఖ్యత కలిగివుందని, ప్రతి ఒక్క విద్యార్థి గేట్ పరీక్షకు ప్రిపేర్ కావాలన్నారు. మంచి స్కోర్ సాధించాలన్నారు. గేట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తర్వాత, దేశంలోని అగ్రశ్రేణి సంస్థలలో ప్రవేశం పొందడమే కాకుండా దేశంలోని అగ్రశ్రేణి కంపెనీలలో నేరుగా ఉద్యోగాలు పొందవచ్చని పేర్కొన్నారు. గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్) స్కోర్ సహాయంతో ప్రతిష్టాత్మక ఐఐఎస్‌సి, ఐఐటి, నీట్ వంటి సంస్థల్లో ఎంఇ, ఎంటెక్, ఇంటిగ్రేటెడ్ పిహెచ్‌డి కోర్సుల్లో ప్రవేశించొచ్చని పేర్కొన్నారు. బార్క్, బెల్, ఐఒసిఎల్, ఎన్‌టిపిసి, పిసిఐఎల్, సెయిల్, గెయిల్, ఒఎన్‌జిసి వంటి విభాగాల్లో గేట్ స్కోర్ ఆధారంగా ఉద్యోగావకాశాలు పొందవచ్చని తెలిపారు. గేట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులు (ఇంజినీరింగ్ విభాగాల్లో) సిఎస్‌ఐఆర్ పరిధిలోని లాబొరేటరీల్లో జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌లకు అర్హులన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ భాస్కరన్, అల్యూమిని కో-ఆర్డినేటర్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

అర్చకులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి : 'మునిగోటి'

ప్రజాశక్తి-మదనపల్లి

కాకినాడ దేవాలయం అర్చకులపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని అఖిల బ్రాహ్మణ సేవా సమాఖ్య అధ్యక్షులు మునిగోటి శ్రీనివాస శర్మ డిమాండ్ చేశారు. మంగళవారం చిప్పిలినందు సత్యనారాయణ స్వామి ఆలయంలో ఆయన మాట్లాడుతూ కాకినాడ నగరం దేవాలయం వీధిలోని పురాతన పెద్ద శివాలయంలో భక్తుల సమక్షంలో ఆలయ అర్చకులు సాయి, సహాయ అర్చకుడు పి.వెంకట సత్యసాయిలపై అన్యాయంగా దౌర్జన్యం చేసి, కాలితో తన్ని, దాడి చేసినమాజీ కార్పొరేటర్ సిరియాల చంద్రారావు దమనకాండను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడి చాలా దుర్మార్గమైన, హేయమైన చర్య అని, తక్షణమే దౌర్జన్యం చేసిన ఆ దుర్మార్గుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా అతనిని తక్షణమే అరెస్టు చేసి ఆ బ్రాహ్మణులకు సత్వర న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో మదనపల్లె అఖిల బ్రాహ్మణ సేవా సమాఖ్య అధ్యక్షుడు అక్షింతల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి వైద్యం రామకృష్ణ శర్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాంప్రసాద్‌రెడ్డి

రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం : 'మండిపల్లి'

ప్రజాశక్తి - రాయచోటి : వైసిపి పాలనలో రాష్ట్రం, నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎస్ఎన్ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పింఛా, అన్నమయ్య ప్రాజెక్టులు తెగిపోయి చాలామంది చనిపోవడం దురదృష్టకరమని చెప్పారు. హంద్రీ నీవా ప్రాజెక్ట్‌తో రాయచోటి నియజకవర్గానికి ఎంత న్యాయం జరిగిందని ప్రశ్నించారు. వెలిగల్లు ప్రాజెక్ట్‌తో చాలా ప్రాంతాలకు నీరు అందడం లేదని వాపోయారు. అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులతో ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదన్నారు. జిల్లా కేంద్రానికి ఎలాంటి మౌలిక సదుపాయాలు కల్పిం చక పోవడం దౌర్భాగ్యమన్నారు. పన్నుల వేస్తున్నారే తప్ప సౌకర్యాలు కల్పించ కపోవడం అన్యాయమని చెప్పారు. సౌకర్యాలు కల్పించకుండా మరోమారు ఓటు అడిగే హక్కు ఎమ్మెల్యేకు కానీ, సిఎంకు కానీ లేదని పేర్కొన్నారు. వైసిపి నాయకులు టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని తెలిపారు. ఇసుక, మట్టి, రాళ్లను వైసిపి నాయకులు దోచేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉన్న శ్రీకాంత్ రెడ్డి తన పేరు చెప్పుకుని ఓటు అడిగే దమ్ముందా అని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు వైఎస్ఆర్ పార్టీకి తగిన గుణాపం చెప్పాలిన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు మడితాటి రవీంద్రరెడ్డి, భాస్కర్ రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, పార్లమెంట్ టిడిపి కార్యదర్శి మట్లి శ్రీనివాసులు నాయుడు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నారు : పిసిసి

ప్రజాశక్తి-కలికిరి

అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీల కూటమి తమ స్వార్థం కోసం రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్నాయని పిసిసి మీడియా ఛైర్మన్ ఎన్.తుల సిరెడ్డి విమర్శించారు. కలికిరిలో పీలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి బాలిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం డిబిటి ద్వారా రూ.1.85 వేల కోట్లు బటన్ నొక్కి ప్రజల ఖాతాల్లో జమ చేసినట్లు జగన్ చెపుతున్నారని చెప్పారు. ప్రభుత్వం అప్పుల రూపేణా తెచ్చిన రూ.8.50 లక్షల కోట్లు ఏమయ్యాయని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆర్‌టిసి, విద్యుత్ ఛార్జీల పెంపు, నాసిరకం మద్యం ధరల పెంపు, ఇసుక సిమెంట్ ధరల పెంపు, ఇంటి, చెత్త పన్నుల రూపేణా వచ్చిన ఆదాయం ఎంతో తెలపాలని డిమాండ్ చేశారు. ప్రజలకు రూ.10 పంచి వారి నుండి రూ.100 వసూలు చేసిన చెత్త ప్రభుత్వం జగన్‌రెడ్డిదని విమర్శించారు. రాష్ట్రం, దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ డాక్టర్ శ్రీవర్ధన్ చౌదరి, కలికిరి మండల పార్టీ అధ్యక్షులు మల్లికార్జున, రాష్ట్ర ఒబిసి అధికార ప్రతినిధి వేంపల్లి శ్రీధర్, పుంగనూరు మండల అధ్యక్షులు బుడ్డా రెడ్డి, మదనపల్లె పార్టీ ఇన్చార్జ్ రెడ్డి సాహెబ్, పుంగనూరు టౌన్ అధ్యక్షులు మోసీనా, జిల్లా సెక్రటరీ మంగూ నాయక్, పీలేరు మండల అధ్యక్షులు దుబ్బా శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తులసిరెడ్డి

సచివాలయ సిబ్బంది బాధ్యతతో పనిచేయాలి : కమిషనర్



సచివాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న కమిషనర్

ప్రజాశక్తి - రాయచోటి

వార్డు సచివాలయ సిబ్బంది ప్రజలతో బాధ్యతగా మెలగాలని, సమయపాలన తప్పక పాటించాలని కమిషనర్ వాసు బాబు సచివాలయ సిబ్బందికి సూచించారు.మంగళ వారం మున్సిపల్ పరిధిలోని మాసాపేట-1, వాల్మీకి స్ట్రీట్, మహబూబ్ బాషా వీధి, బోస్ నగర్ -1 సచివాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది వాలంటీర్ల హాజరు పట్టిక, రికార్డులు తనిఖీ చేశారు. బయోమెట్రిక్ హాజరు తప్పక వేయాలని సూచించారు. సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా సచివాలయ అన్ని కార్యాలయాల్లో, వార్డు పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియమావాళి తప్పక అమలు చేయాలన్నారు. ప్రస్తుతం సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎంసిసి అమలులో ఉన్నందున ప్రతీ ఉద్యోగి, వాలంటీర్లు తప్పక ఎన్నికల నియమావళి పాటించాలని, ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు రాజకీయ పరమైన కార్యక్రమాల్లో పాల్గొన్నా, ప్రచారం చేసినా వెంటనే విధుల నుండి తొలగించడంతో పాటు, ఎన్నికల క్రమశిక్షణా నియమావళి మేరకు చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ ఇస్పెక్టర్ మల్లికార్జున, కార్యదర్శులు పాల్గొన్నారు.

కర్రసాములో 'ఏకలవ్య' క్రీడాకారుల ప్రతిభ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ : ఈ నెల 24, 25, 26వ తేదీలలో కన్యాకుమారిలో జరిగిన జాతీయ స్థాయి కర్రసాము ఛాంపి యన్‌షిప్‌లో ప్రతిభ చాటి పథకాలు సాధించారని మాస్టర్లు రెడ్డి ప్రవీణ్, ఉద్దండపు బాలాజీ గణేష్ తెలిపారు. కర్రసాము ఛాంపియన్‌షిప్‌లో తమ క్రీడాకారులు సురుల్ వాల్ విభాగంలో టి.శివ కుమార్ రజత పతకం, వై.గంగాధర్, టి.రేవంత్‌రెడ్డి కాంస్య పథకాలు, ఈటె విభాగంలో కె.ఎల్.భరణి కుమార్ కాంస్య పతకం, కృతికరెడ్డి రజత పతకం సాధించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలన్నారు.

రంజాన్ వేళలు



ఇఫ్తార్ బుధవారం (సా)	షహరీ గురువారం (ఉ)
6.30	4.58



వాహనదారులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్ఐ రఘురాం

పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు

ప్రజాశక్తి-పుల్లంపేట

వాహనాలకు సంబంధించి పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని వాహనదారులను ఎస్ఐ రఘురాం హెచ్చరించారు. మండల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో పోలీసులు వాహనాలను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహనదారుడు తప్పక రోడ్డు భద్రత నియమాలను పాటించాలని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలన్నారు. కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకొని వాహనాలను నడపాలని సూచించారు. ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదని, అలా కాదని ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తే వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వరాదని అలా కాదని వాహనం ఇస్తే వాహన యజమానిపై కూడా కేసు నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

మల్లూరమ్మ జాతరలో ప్రముఖులు

ప్రజాశక్తి-చిన్నమండెం

మండల పరిధిలో సోమ, మంగళవారం జరిగిన శ్రీ మల్లూరమ్మ జాతరలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జడ్‌పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు విచ్చేసిన నేతలకు ఆలయకమిటీ, దేవాదాయ శాఖాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తీర్థ ప్రసాదాలు అందజేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ జాతరలు తెలుగు సంస్కృతి ప్రతీకలుగా నిలుస్తున్నాయని అన్నారు. వైభవంగా మల్లూరమ్మ తిరునాల జరగడం హర్షణీయమని జడ్‌పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భూసాని అంజలి, లక్ష్మిరెడ్డి, మాజీ సర్పంచ్ చక్రపాణిరెడ్డి, మిషన్ చంద్రారెడ్డి, మల్లూరులో మాజీ సర్పంచ్ అమ్మాజీ, బెల్లంవాండ్లపల్లెలో వెంకట్రామిరెడ్డి, పిల్ల బయారెడ్డి, జల్లావాండ్లపల్లెలో ఉపాధ్యాయుడు రెడ్డెన్న, కదిరి వాండ్లపల్లెలో వండాడి సర్పంచ్ ముసల్ రెడ్డిలు పాల్గొన్నారు.

విందు కార్యక్రమంలో 'మండిపల్లి'

మల్లూరమ్మ జాతర సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో పలువురు కార్యకర్తలు ఇచ్చిన విందుకు వారి పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా టిడిపి అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. గ్రామస్తులు పూలమాలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన వారు ఇచ్చిన ఆతిథ్యాన్ని స్వీకరించారు.

ఘనంగా శ్రీకోదండ రామాలయ విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి-చిన్నమండెం

మండల పరిధిలోని దేవగుడిపల్లె గ్రామం కురవపల్లెలో నూతనంగా నిర్మించిన శ్రీకోదండ రామాలయంలో మంగళవారం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి టిటిడి మాజీ పాలకమండలి సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు పాల్గొన్నారు. ఆలయకమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు ప్రసాద్‌బాబును గజమాల వేసి శాలువ కప్పి సత్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లికార్జున, వెంకటరమణ, నారాయణ, రాంబాబు, శంకర, అంజనేయులు, కిరణ్, వెంకటరమణ, వెంకటపతి, పెద్దయ్య, ప్రవీణ్, పెద్దయ్య, ప్రమోద్, మహేష్, సురేష్, సుగవాసి శ్రీనివాసులు, మని పాల్గొన్నారు.

20 మందిపై బైండోవర్ కేసు నమోదు

ప్రజాశక్తి-గాలివీడు

తూముకుంట గాలివీడు గ్రామాలలో వైసిపి, టిడిపి చెందిన అభ్యర్థులు 20 మందిని మంగళవారం బైండోవర్ కేసు కింద నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం వెలిగల్లు, గరుగుపల్లి చెందిన టిడిపికి చెందిన పదిమంది, వైసిపి చెందిన పదిమంది మొత్తం 20 మందిని బైండోవర్ కింద కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఇప్పటికి 59 మందిని బైండోవర్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-కలికిరి

కలికిరి పట్టణంలో రాయలసీమ పాఠశాలవీధిలో నివాసముంటున్న నల్లారి కుటుంబానికి అప్తుడు అయినటువంటి మొయిద్దీన్(67) మృతి చెందడంతో విషయం తెలుసుకున్న నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఫోన్ ద్వారా కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఆయన సతీమణి తనూజరెడ్డి మొయిద్దీన్ మృతదేహానికి నివాళి అర్పించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి మంచి కార్యకర్తను కోల్పోయిందని, వారి కుటుంబ సభ్యులకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు నిజాముద్దీన్, ఉపాధ్యక్షుడు రెడ్డి, సభ్యులు మహమ్మద్ హజరత్, అగస్త్యేశ్వర్, రమేష్‌రెడ్డి, తిప్పారెడ్డి, కార్యకర్తలు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు అస్లాం చెలిమి, జబ్బీర్ పాల్గొన్నారు.

'పది' పరీక్ష కేంద్రాల్లో డివైఇఒ తనిఖీ

ప్రజాశక్తి-బి.కొత్తకోట



మాట్లాడుతున్న డివైఇఒ శ్రీరామ్ పురుషోత్తం

మదనపల్లి డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం మండలంలో పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు, ఇన్విజిలేటర్లు చక్కగా విధులు నిర్వహిస్తున్నారని, పరీక్షలు పకడ్బందీగా జరుగుతున్నాయని సంతృప్తిని వ్యక్తపరిచారు. జీవ శాస్త్రాని సంబంధించిన పరీక్షకు 876 మంది విద్యార్థులకు గాను, 823 మంది విద్యార్థులు హాజరయ్యారని, 53 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. ఇవిద్యార్థులు కష్టపడి చదవి ఉన్నత లక్ష్యాలను చేరుకొని తమ జీవితాలకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. ప్పటి వరకు జరిగిన పరీక్షలు ఎంతో ప్రశాంతంగా జరిగాయని, పోలీసులు పటిష్టమైన భద్రత చర్యలు తీసుకోవడంతో పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించగలిగామని అన్నారు. పోలీసు శాఖ సహకారం మరువలేనిదన్నారు.

కళ్లేవాండ్లపల్లెలో 'మోడల్ పోలింగ్ బూత్'

ప్రజాశక్తి-వీరబల్లి



మోడల్ పోలింగ్ బూత్‌లపై ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

మండలంలోని డి.రాచపల్లి పంచాయతీ కళ్లేవాండ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ బూత్‌ను ఎంపిడిఒ రామచంద్రారెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల చైతన్య పరిచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన ఎన్నికల సంఘం ఇప్పుడు పోలింగ్ బూతులపై నమూనాలతో ఓటింగ్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ పోలింగ్ బూత్‌కు వచ్చి తమ ఓటుహక్కు వినియోగించుకునేలా మండలానికి ఒకటి చొప్పున పోలింగ్ బూత్ ఎంపికచేసి మోడల్ పోలింగ్ బూత్‌గా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఒక్కసారి ఓటర్ లోపలికి వచ్చిన తర్వాత ఓటింగ్ ప్రక్రియను పరిశీలించేందుకు పోలింగ్ ఏజెంట్లతో పాటు ఎన్నికల సిబ్బంది కూడా ఇక్కడ ఉంటారని అన్నారు. ఎపిఒ ప్రిసైడింగ్ అధికారి ప్రతి పోలింగ్ బూత్‌లో ఉంటారని, ఇక్కడ ఉన్న ఎన్నికల సిబ్బంది ఓటర్లకు ఓటు ఉందా లేదా అని ఒకసారి సరి చూసుకొని ఓటు ఉంటే వేలుపై సిరా గుర్తు వేస్తారని చెప్పారు. లోపలికి వచ్చిన ప్రతి ఓటరు శాసనసభకు, లోకసభకు, కూడా ఈ హక్కును వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించే విధంగా ఈ మోడల్ పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేశామన్నారు. లోపల ఒక పక్క లోక సభకు, ఒకపక్క శాసనసభకు, పోలింగ్ బూత్‌లు ఉంటాయని తెలిపారు. ఆ పోలింగ్ బూత్‌లో ఇవిఎం మిషన్లు, వివిప్యాట్లు ఏర్పాటు చేశామని, ప్రతి ఓటరు గుర్తుంచు కోవాల్సింది ఓటర్ ప్యాడ్ నొక్కిన తర్వాత మనం ఎవరికైతే ఓటు వేసామో ఆ ఓటు ఏడు సెకండ్లు వివి ప్యాడ్‌లో కనిపిస్తుందని అన్నారు. ఓటు గుర్తు కనిపించిందా లేదని ఒకసారి సరిచూసుకోవాలని తెలిపారు. వాటిలో ఏమన్నా తేడాలు జరిగితే సంబంధిత అధికారికి ఫిర్యాదు చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ బూత్‌లో ఒక బివిఎల్ఒ ఉంటారని చెప్పారు. ప్రతి పోలింగ్ బూత్ వద్ద, వృద్ధులకు గానీ, వికలాంగులకు గానీ, నడవలేని పరిస్థితిలో ఉండే వారి కోసం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఒకట వంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పటిష్టమైన బందోబస్తును కూడా ఏర్పాటు చేశామన్నారు. సాయంత్రం 6గంటలకు క్యూలైన్‌లో ఎంత మంది ఓటర్స్ నిలబడి ఉంటారో వారందరూ కూడా ఓటు హక్కు వినియోగించు కునే విధంగా అధికారులు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రామచంద్రారెడ్డి, ఆర్ ఐ గోపి, విఆర్ ఒలు, మండల సర్వేయర్, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ, ఎంపిడిఒ సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి సమస్య లేకుండా చూడాలి : ఎంపిడిఒ



మాట్లాడుతున్న ఎంపిడిఒ రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-వీరబల్లి

వేసవిలో తాగునీటి సమస్య లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ రామచంద్రారెడ్డి పంచాయతీ సెక్రటరీలు, ఇంజి నీరింగ్ అసిస్టెంట్లలను ఆదేశించారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో తాగునీటి సరఫరా పై ఆర్డబ్ల్యూఎస్ ఎఇ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు సమావేశం ఏర్పాటు చేసి సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకో వాలని ఉన్నారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరిం చేందుకు స్థానిక వ్యవసాయ రైతులతో మాట్లాడి బోర్లను ఉపయోగించు కోవాలన్నారు. తాగునీరు సరఫరా కానీ గ్రామాలు. పైపులు మరమ్మతులు చేయాల్సిన గ్రామాలు, నీటి కుళాయి కనెక్షన్లు ఇవ్వని ఇళ్లు ఎన్ని ఉన్నాయని తెలుసుకోవాలని సూచించారు. మిషన్ భగీరథ నీటి సరఫరా జరగని పక్షంలో రిజిస్టర్‌లో నమోదు చేసి, పంచాయతీ అధికారికి సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఈ వేసవిలో ఏ ఒక్క గ్రామంలో నీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు, ఇంజినీర్ అసిస్టెంట్లలను ఆదేశించారు. సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఎఇ కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేద్దాం

- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా

ప్రజాశక్తి-నిమ్మనపల్లి



మాట్లాడుతున్న షాజహాన్‌బాషా

టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు మదనపల్లిలో బుధవారం చేపట్టిన ప్రజాగళం యాత్రను విజయవంతం చేద్దామని మదనపల్లి టిడిపి, జనసేన, బిజెపి కూటమిల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా పేర్కొన్నారు. మంగళవారం నిమ్మనపల్లిలో టిడిపి మాజీ మండల అధ్యక్షులు, టిడిపి మీడియా కో-ఆర్డినేటర్ రాజన్న ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చిన్నబాబు, రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్‌లతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ప్రజాగళం పేరుతో యాత్రను చేపట్టారని మదనపల్లెకు ఆయన విచ్చేస్తున్న సందర్భంగా ప్రజాగళం యాత్రను మండల, నియోజకవర్గంలోని టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధి దిశగా సాగాలన్నా, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రావాలన్నా, రైతులకు గిట్టుబాటు ధరలు అందాలన్నా, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నా చంద్రబాబు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆర్.జె వెంకటేష్, మధుబాబు, జయన్న, రామకృష్ణ, మల్లప్ప పాల్గొన్నారు.

బాధితులకు బీమా చెక్కులు పంపిణీ



బీమా చెక్కును అందుకుంటున్న వెంకటేష్

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామానికి చెందిన ఇండ్లూరు వెంకటసుబ్బమ్మ అనే మహిళ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. మృతురాలు ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా దరఖాస్తు చేసుకోవడంతో ఎపిజిబి పుల్లంపేట శాఖ సిబ్బంది మృతురాలి కొడుకు ఇండ్లూరు వెంకటేష్‌కు మంగళ వారం బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో రెండు లక్షల రూపాయల చెక్కును అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ బ్యాంకులో ప్రధానమంత్రి జీవనజ్యోతి ప్రమాద బీమా చేసుకున్న విషయమే కుటుంబ సభ్యుల ఎవరికి తెలియదని, మృతురాలు అనారోగ్యంతో మృతి చెందడం జరిగిందని బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ కృషితోనే తమకి రెండు లక్షల రూపాయలు వచ్చాయని తెలిపారు. చెక్కు తీసుకోవడం పట్ల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. మేనేజర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్‌లో 18 సంవత్సరముల నుంచి 50 సంవత్సరాల లోపు ఉన్న ఖాతాదారులందరూ ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం, 18 సంవత్సరముల నుంచి 70 సంవత్సరాలు లోపు ఉన్న ఖాతాదారులందరూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం చేసుకొని నాలుగు లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యం పొందాలని తెలిపారు. ఇటువంటి మంచి అవకాశాన్ని ఖాతాదారులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది విజయ్, శశికళ, వెంకటరావు, జగ్గు బాబు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసం ఆదరించండి

- జనసేన అభ్యర్థి యనమల భాస్కరరావు

ప్రజాశక్తి-పుల్లంపేట



జనసేన నాయకులతో భాస్కరరావు

నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆదరించాలని రైల్వేకోడూరు జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యనమల భాస్కరరావు పేర్కొన్నారు. నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భాస్కరరావు మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలను అనుసరిస్తూ పార్టీకి సేవ చేయడమే తన లక్ష్యమని తెలిపారు. జనసేన పార్టీలో సభ్యత్వం తీసుకుని మొదటిసారిగా రాజకీయ క్షేత్రంలోనికి అడుగుపెట్టానని అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆశీర్వదిస్తే నియోజకవర్గ అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్‌కు ఎప్పుడు రుణపడి ఉంటానని అన్నారు. నియోజవర్గంలోని ప్రతి మండలాన్ని పారిశ్రామిక కేంద్రంగా మారుస్తానని, విద్యార్థులకు నూతన టెక్నికల్ కళాశాలను ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. కార్యక్రమంలో జనసేన నాయకులు గంధంశెట్టి దినకర్‌బాబు, వద్దన్నగారి ప్రసాద్, మాదం సుబ్రహ్మణ్యం, నల్లంశెట్టి కిషోర్, యనమల ప్రసాద్‌బాబు, మహేష్, బాషా, నరేష్, నాగినేని వెంకటేష్, పసుపులేటి రవి, వెంకట సాయి, చరణ్, వెంకటాద్రి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయరెడ్డి

పార్టీ విజయానికి అనుబంధ కమిటీలే కీలకం

-దాసిరిపల్లి జయచంద్రారెడ్డి

ప్రజాశక్తి-ములకలచెరువు

నియోజకవర్గంలోని టిడిపిలో గ్రూపు రాజకీయాలు వీడి పార్టీ విజయానికి నాంది పలకాలని క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, యూనిట్, బూత్ కమిటీల అనుబంధ కమిటీలకు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి దాసిరిపల్లె జయచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ములకలచెరువులోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి ఎస్‌ఎం.పర్వీన్‌తాజ్, తంబళ్లపల్లి నియోజకవర్గ ప్రచార సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, మార్గదర్శనంలో టిడిపి ముఖ్య నాయ కులకు బూత స్థాయి, క్లస్టర్ ఇన్‌ఛార్జిలకు యూనిట్ దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లా డుతూ అభ్యర్థి జయచంద్రారెడ్డి విజయానికి సమిష్టి కృషి చేయాలని చెప్పారు. పిటిఎం మండల అధ్యక్షులు ఆనందరెడ్డి బూతు కన్వీనర్లు యూనిట్, క్లస్టర్ ఇంచార్జిలకు ముఖ్య నాయకులకు పార్టీ అధిష్టానం నిర్దేశించిన పార్టీ కార్యక్రమాలను, ఎన్నికల ప్రచార కార్యక్రమాలను బూత్ స్థాయిలో పటిష్టంగా అమలు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో 20 పంచాయతీలలో సంపూర్ణంగా బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, యూనిట్ ఇన్‌ఛార్జిలు, మాజీ సర్పంచ్‌లు మాజీ ఎంపిటిసిలు, సంపత్ కోట సర్పంచ్ రెడ్డప్ప. మాజీ సర్పంచ్‌లు కె.శ్రీనివాసన్‌రెడ్డి, సంపతి కోట కిట్టన్న , మద్దయ్యగారిపల్లి మాజీ సర్పంచ్ నరసింహులు, పులికల్లు మాజీ సర్పంచ్ కట్టా వెంకట రమణనాయుడు వెంకటప్ప, నాయకులు పట్టా చంద్రమోహన్ రెడ్డి, రమేష్ రెడ్డి, కందుకూరుబాబు పాల్గొన్నారు.

పంచాయతీ ఇఒగా గురుమోహన్

ప్రజాశక్తి-కలికిరి



బాధ్యతలు స్వీకరిస్తున్న ఇఒ గురుమోహన్

తాగునీటి సమస్యకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని కలికిరి మేజర్ పంచాయతీ ఇఒ గురు మోహన్ తెలిపారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ముఖ్యంగా తాగునీటి సమస్యలను పరిష్కరిస్తామని వీటిపై ప్రత్యేక దృష్టి పెడతామని తెలిపారు. కలికిరి గ్రామపంచాయతీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, దీనికి ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. మార్చి 31 లోపు ఇంటి పన్ను, నీటి పన్నులను చెల్లించి అధికారులకు పూర్తిగా సహకరించాలని కోరారు. గ్రామపంచాయతీ పరిధిలోని సమస్యలను తమ దృష్టికి తీసుకవస్తే పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మండలంలో అనంతపురం గ్రామ పరిధిలోని దళితవాడ వాసుల తాగునీటి కష్టాలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం లక్కిరెడ్డిపల్లి మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ ఓబులేసు పేర్కొన్నారు. మంగళవారం దళితవాడలో నీటి సమస్య ఎదుర్కొంటున్న మహిళలు, ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఎన్నికల ముందు వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా అన్ని గ్రామాలకు తాగునీరు, సాగునీరు అందిస్తామని చెప్పి ఐదు సంవత్సరాలు పూర్తవుతున్న ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఏ ఒక్క గ్రామానికి వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా సాగునీరు కాదు కదా తాగునీరు కూడా ఇవ్వలేదన్నారు. పార్టీ నాయకుల జేబులు నింపుకునేందుకు కాలేటి వాగు ద్వారా అన్ని చెరువులకు, అన్ని గ్రామాలకు తాగునీరు అందిస్తామని తూతూ మంత్రంగా పైపులైన్లు వేశారని అన్నారు. ఇప్పటికైనా నీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు వెలిగల్లు ప్రాజెక్టు ద్వారా తాగునీరు అందించి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. వేసవి కాలం కావడంతో నీటి ఎద్దడి తీవ్రంగా నెలకొందని అన్నారు. తాగేందుకు నీరు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు హామీలు ఇచ్చారే తప్ప అమలు చేయడంలో విఫలం చెందాని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతానికి ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వం నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేసి తాగునీటి అందించాలని కోరారు. లేనిపక్షంలో ఎంపిడిఒ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

క్రైం కార్నర్



చీటింగ్ కేసులో పట్టుబడిన నిందితుడితో సిఐ, ఎస్ఐలు

డిపాజిట్ల పేరుతో మోసం చేసిన నిందితుల్లో ఒకరు అరెస్టు

ప్రజాశక్తి-పీలేరు

పీలేరు పట్టణంలో జనానికి అధిక వడ్డీ ఆశ చూపి డిపాజిట్ చేయించుకున్న సొమ్మును తిరిగి చెల్లించకుండా మోసానికి పాల్పడిన నిందితుల్లో ఒకరు అరెస్టు చేసినట్లు అర్బన్ సిఐ మోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో వివరాలను వెల్లడించారు. కర్నూలు జిల్లా నంద్యాలకు చెందిన బాలన్న, ప్రకాశం జిల్లా కనిగిరికి చెందిన హైజాక్‌లు ఇరువురు వ్యక్తులు విన్ ఇండియా ఆయుర్వేదిక్ కాస్మెటిక్, జనరల్ స్టోర్స్, మహిమ ఆయుర్వేదం సంస్థల్లో నగదును డిపాజిట్ చేసుకుంటే రూ.1 లక్షకు 20 వారాల్లో రూ.1.80లక్షలు చెల్లిస్తామంటూ పీలేరుకు చెందిన మల్లికార్జున, మురళి అనే ఉపాధ్యాయులు, ఖాదం వలీ అనే మరో వ్యక్తిని పరిచయం చేసుకుని వారి ద్వారా రూ.8 కోట్లు డిపాజిట్ చేయించుకున్నారని తెలిపారు. అందులో రూ.4 కోట్ల వరకు తిరిగి చెల్లించి, మిగిలిన సొమ్ము చెల్లించకుండా మోసానికి పాల్పడుతున్నారంటూ ఈనెల 9న ఖాదర్ వలీ అనే బాధితుడు తమకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక తిరుపతి రోడ్డులోని టిటిడి కల్యాణ మండపం సమీపంలో బాలన్నను అరెస్టు చేసామని, అతని నుంచి ఫార్చ్యూనర్ కారు, ఒక సెల్ ఫోన్, విన్ ఇండియా, మహిమ ఆయుర్వేదం సర్టిఫికెట్లు, రెండువేలు నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ కేసులో మరో నిందితుడు హైజాక్ పరారీలో ఉన్నాడని, పరారిలో ఉన్న హైజాక్‌ను త్వరలో పట్టుకుని భాదితులకు చట్టపరంగా న్యాయం చేస్తామని తెలిపారు. ఈ దాడిలో తనతో పాటు ఎస్ఐ నరశింహుడు, క్రైమ్ పార్టీ హెడ్ కాని స్టేబుల్ రామచంద్ర, విజయ్, పిసి జగదీష్‌లను రాయచోటి డిఎస్‌పి అభినందించారు.

నాటు సారా నిందితులు..

ప్రజాశక్తి-బి.కొత్తకోట

నాటుసారా విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను సోమవారం బి.కొత్తకోట పోలీసులు అరెస్టు చేశారు. సిఐ సూర్య నారాయణకి కథనం మేరకు..మండంలోని గొల్లపల్లి పంచాయతీ, నల్లంకివారిపల్లి గ్రామ సమీపంలో ఉన్న చింత చెట్టు కింద కె.సుబ్బన్న, ఎ.నాగార్జునరెడ్డి, టి.ఆనందరెడ్డి అనేవారు రెండు క్యాన్లు నాటు సారా విక్రయిస్తుండగా వారిని అదుపులో తీసు కున్నట్లు తెలిపారు. వారి దగ్గర నుంచి 24 లీటర్ల సాటుసారా స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిం చినట్లు తెలిపారు.

వైసిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-కలకడ

మండల కేంద్రం కలకడలో వైసిపి నాయకులు విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎంపిపి శ్రీదేవిరవికుమార్, మాజీ జడ్‌పిటిసి శివానం దరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వంలో అందించిన సంక్షేమ పథ కాలను వివరిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మరొకసారి జగన్మోహన్‌రెడ్డి సిఎంని చేయాలని, ఎంపీగా మిథున్‌రెడ్డిని, ఎమ్మె ల్యేగా చింతల రామచంద్రారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మస్తాన్ మంజు, నగమల్లయ్య, రెడ్డి, మల్లి పాల్గొన్నారు.



ప్రచారంలో ఎంపిపి శ్రీదేవి రవికుమార్, వైసిపి నాయకులు